పత్తి కొనుగోలు నిలిపివేత

బోథ్, జనవరి 31: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మార్కెట్ పరిధిలోని పొచ్చెర, నేరడిగొండ, సొనాల, బోథ్ జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నిల్వలు అధికంగా ఉన్నందున ఫిబ్రవరి 1, 2 తేదీల్లో పత్తి కొనుగోలు తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి విఠల్ ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాల్లో కొనుగోలు ఉండవని పేర్కొన్నారు. సోమవారం నుంచి యథావిధిగా కొనుగోలు జరుగుతాయని పేర్కొన్నారు. రైతులు గమనించాలని పేర్కొన్నారు.

కన్గుట్ట ఎంపీటీసీ స్థానంలో కలుపవద్దు

ఎంపీడీవోకు విన్నవిస్తున్న కుచులాపూర్, పిప్పల్‌ధరి గ్రామస్తులు

బోథ్, జనవరి 31: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న కన్గుట్ట ఎంపీటీసీ స్థానంలో తమ గ్రామాలను కలపవద్దని పిప్పల్‌ధరి, కుచులాపూర్ గ్రామస్తులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. తమ గ్రామాలు ఇదివరకు ఉన్న పొచ్చెర ఎంపీటీసీ పరిధిలోనే కొనసాగించాలని లేదా కుచులాపూర్, పిప్పల్‌ధరి గ్రామాలను కలిపి ఎంపీటీసీ స్థానంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడ మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, గ్రామస్తులు కొమ్ము చంద్రమోహన్, మల్యాల అంజయ్య, సిరిపురం దాస్, నారాయణ, కారం లక్ష్మణ్, పండరి యానయ్య, బండారి సంతోష్ ఉన్నారు.

సొనాలలో మరో ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలి

బోథ్, జనవరి 31 : కొత్తగా ఏర్పాటైన సొనాల మండల కేంద్రంలో మరో ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం గ్రామస్తులు బోథ్ ఎంపీడీవో రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. కొత్తగా ఏర్పాటైన సొనాల మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాలను ఏర్పాటు చేస్తూ ముసాయిదా జాబితా విడుదల చేశారని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 4433 జనాభా ఉన్నందున సొనాల-2 ఎంపీటీసీ స్థానానికి అవకాశం కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సహకార సంఘం డైరెక్టర్ లోలపు పోశెట్టి, నాయకులు భీంరావ్ పాటిల్, మునీశ్వర్ సోమన్న, అమృత్‌రావ్ పాటిల్, భోజన్న, విజయ్, ప్రేమ్‌రాజ్, రాజలింగు ఉన్నారు.

ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా జాదవ్ కృష్ణ

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న జాదవ్ కృష్ణ

ఖానాపూర్, జనవరి 31 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా జాదవ్ కృష్ణ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహించి బదిలీపై ఖానాపూర్‌కు వచ్చారు. ఇక్కడ కమిషనర్‌గా పని చేసిన టీ మనోహర్ ఖానాపూర్ మున్సిపల్ మేనేజర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా విధుల్లో చేరిన కమిషనర్‌కు కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కమిషనర్ పేర్కొన్నారు.

అందుబాటులో పీఎస్‌బీ జీవన ఎరువు

కుంటాల, జనవరి 31 : నిర్మల్ జిల్లా కుంటాలలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పీఎస్‌బీ (ఫాస్ఫరస్ సాల్యుబులైజింగ్ బాక్టీరియా) అనే జీవన ఎరువు 50 శాతం సబ్సిడీపై ఒక కిలో 20 రూపాయలకే అందుబాటులో ఉన్నాయని ఎంఏవో విక్రమ్ తెలిపారు. పొలంలో మొక్కకు అందించడానికి ఇది ఉపయోగపడుతుందని, దీనిని పశువుల ఎరువు లేదా కంపోస్ట్ ఎరువుతో కలిపి వెదజల్లాలని సూచించారు.

గద్దర్ జయంతి

ఎదులాపురం/బోథ్, జనవరి 31: ప్రజా యుద్ధనౌక ప్రజా గాయకుడు గద్దర్ 77వ జయంతి వేడుకలను శుక్రవారం ఆదిలాబాద్‌లో మాల సంక్షేమ సంఘ భవనంలో, బోథ్‌లో నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమేశ్, గౌరవాధ్యక్షుడు మేకల మల్లన్న, ప్రధాన కార్యదర్శి సుధాకర్ ప్రభాకర్, దేవన్న, కిరణ్, అశోక్, రఘువేంద్ర, గద్దర్ గళం స్వాభిమాన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, పరమేశ్వర్, గణేశ్, సురేశ్, ఉద్యమ కారుడు ప్రశాంత్, కళాకారుల సంఘ నాయకులు పాల్గొన్నారు. బోథ్‌లో మాల సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు ఎల్క రాజు, కార్యదర్శి సోమన్న, కోశాధికారి లక్ష్మణ్, నాయకులు అమృత్ రావు పాటిల్, ప్యాక్స్ డైరెక్టర్ పోశెట్టి, భోజన్న, ఊశన్న, చిన్నయ్య, భూమేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలపై కొరవడిన పర్యవేక్షణ

కుభీర్, జనవరి 31: ప్రభుత్వ పాఠశాలలపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేక ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయని నిర్మల్ జిల్లా ఛాత్ర యువ సంఘర్ష సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని సొనారి ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని కొందరు ఉపాధ్యాయులు విధులకు హాజరుకాకున్న జీతాలు మాత్రం యథావిధిగా అందుతున్నాయని ఆరోపించారు. ఉపాధ్యాయులు కొందరు డీఈవో కార్యాలయం పేరు చెప్పి చుట్టపు చూపుగా వస్తున్నా కాంప్లెక్స్ హెచ్ఎం, మండల విద్యాధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. గణిత, భౌతిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులు లేరని తాము నష్టపోతున్నట్లు విద్యార్థులు ఆయనకు వివరించారు. వెంటనే ఎంఈవోపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రామాలయం నిర్మాణానికి భూమి పూజ

తలమడుగు, జనవరి 31 : ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో చేపడుతున్న రామాలయ నిర్మాణానికి శుక్రవారం విజయ డెయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి గ్రామస్తులతో కలిసి భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణానికి మెడిచెల్మ స్వప్న జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆలయ రూ.10 లక్షలు విరాళంగా అందజేశారు. అదే గ్రామానికి చెందిన సుధారపు పోతన్న వారి తండ్రి జ్ఞాపకార్థం గ్రామంలో ఆలయ నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పోతారెడ్డి, గోక వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, గంగాధర్, అశోక్, సంజీవరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

• ఎన్నికల కోడ్ ఉల్లంఘన

తహసీల్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటం

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలై, ఎన్నికల కోడ్ జనవరి 29 నుంచి అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం 48 గంటల్లో విగ్రహాలకు ముసుగు వేయాలి అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ నాయకుల చిత్రపటాలు తొలగించాలి. కానీ ఇవేమి తమకు పట్టనట్లుగా శుక్రవారం ఖానాపూర్ తహసీల్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని అలాగే ఉంచారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తహసీల్ కార్యాలయానికి ఎన్నికల కోడ్ వర్తించదా అని పలువురు చర్చించుకుంటున్నారు.

- ఖానాపూర్ టౌన్, జనవరి 31

యూటర్న్ ఇవ్వాలని ఆందోళన

ఆందోళన చేస్తున్న తారోడతండా గ్రామస్తులు

ముథోల్, జనవరి 31 : నిర్మల్ జిల్లా ముథోల్ మండలం తారోడతండా గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గ్రామానికి జాతీయ రహదారి యూ టర్న్ ఇవ్వాలని భైంసా- బాసర రోడ్డుపై కూర్చొని ధర్నా చేపట్టారు. రోడ్డు విస్తరణలో భాగంగా యూ టర్న్ దూరం ఉండడంతో గ్రామానికి వెళ్లాలంటే దూరం భారం పెరిగి ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా తమ గోడును పట్టించుకోవడం లేదని వాపోయారు. తక్షణమే గ్రామానికి సమీపంలో యూ టర్న్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ మల్లేశ్ అక్కడికి చేరుకొని గ్రామస్తులను సముదాయించారు. రోడ్డు యూ టర్న్ ఇచ్చే విధంగా చూస్తామని వారికి నచ్చజెప్పడంతో వారు శాంతించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ఎదులాపురం: గాలిలో బెలూన్లను వదిలేస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారులు, విద్యార్థులు

ఎదులాపురం,జనవరి 31 : రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇన్‌చార్జి డీటీసీ దుర్గ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని తెలంగాణ గిరిజన బాలుర గురుకులంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై విద్యార్థులతో కలిసి బెలూన్లను గాలిలో వదిలిపెట్టారు. రోడ్డు భద్రత, ప్రమాద రహిత డ్రైవింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంవీఐ అల్లి శ్రీనివాస్, ఏఎంవీఐలు మర్గం రవీందర్, హరింద్ర, టీడబ్ల్యూర్ జేసీ ప్రిన్సిపాల్ అనిల్‌కాంబ్లే, కాని స్టేబుళ్లు మంజు భార్గవి, ప్రేమ్‌కుమార్, కలీం పాల్గొన్నారు.

భైంసా, జనవరి 31 : ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించాలని ఎంవీఐ దూప్‌సింగ్ అన్నారు. నిర్మల్ జిల్లా భైంసాలోని ఆర్టీసీ డిపోలో నిర్వహించిన రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రోడ్డు నిబంధనలు పాటించకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అనంతరం యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్స్‌కు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఇందులో మొదటి స్థానం అహద్, రెండవ స్థానం టీవీ రావ్, మూడవ స్థానంలో మల్లికార్జున్ ఉన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ హరిప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఉద్యోగులు పాల్గొన్నారు.

భైంసా: ప్రశంసా పత్రాలు అందుకుంటున్న డ్రైవర్లు

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎం ప్రవీణ్ రెడ్డి

బోథ్, జనవరి 31: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మార్కెట్ కమిటీ యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. నాంఫెడ్ వారిచే మార్క్‌ఫెడ్ వారి ఆధ్వర్యంలో సహకార సంఘం ద్వారా కొనుగోలు చేపడుతున్నట్లు డీఎం తెలిపారు. క్వింటాల్ మద్దతు రూ.7550తో కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్ అరుణ, సీనియర్ ఇన్‌స్పెక్టర్ జలాలొద్దీన్, ఏడీసీసీబీ బ్యాంక్ మేనేజర్ శైలజ, ఏఎంసీ కార్యదర్శి విఠల్, ఏవో రవితేజ, సీఈవో గోలి స్వామి, నేరడిగొండ సీఈవో నాగభూషణ్, సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికంగా చదవాలి

ఉపాధ్యాయులకు సలహాలు ఇస్తున్న ఆర్‌జేడీ సత్యనారాయణ రెడ్డి

ముథోల్, జనవరి, 31 : విద్యార్థులు ప్రణాళికంగా చదివినప్పుడే వందశాతం మార్కులు సాధించగలుగుతారని ఆర్‌జేడీ సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా ముథోల్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులకు ప్రతి సబ్జెక్టుపై విధిగా చదివించాలని సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు వారికి పరీక్షలపై అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అంతకుముందు రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహణ

దస్తురాబాద్ : పరీక్షను పరిశీలిస్తున్న ఎంఈవో గంగాధర్

దస్తురాబాద్, జనవరి 31 : విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ప్రతిభ పరీక్షలు ఎంతోగానో దోహదపడుతాయని మండల విద్యాధికారి గంగాధర్ అన్నారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భౌతిక, రసాయన శాస్త్ర మండల ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పరీక్ష నిర్వహించారు. కంప్యూటర్ ఆధారిత ప్రశ్నాపత్రం ద్వారా విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర అంశాలపై పోటీ పరీక్షను నిర్వహించారు. మండల స్థాయి పోటీ పరీక్షలో ఆడెపు లహరిక, జడ్పీహెచ్ఎస్ దస్తురాబాద్, జక్కుల మానస, జడ్పీహెచ్ఎస్ మున్యాల, ములుమూరి రాధాలక్ష్మి జడ్పీహెచ్ఎస్ మున్యాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. వీరు జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షలో పాల్గొంటారని ఉపాధ్యాయులు తెలిపారు. విజేతలను ఎంఈవో అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్, కేశవ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనంలో నాసిరకంగా పనులు

అపరిశుభ్రంగా ఉన్న గది

కుంటాల, జనవరి 31 : నిర్మల్ జిల్లా కుంటాల మండలం విట్టాపూర్ గ్రామంలో కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనంలో కాంట్రాక్టర్ నాసిరకమైన పనులు చేయడంతో ఫ్లోరింగ్ టైల్స్ కుంగిపోయి కిచెన్, నిల్వ గది, క్లాస్‌రూమ్‌లు ప్రమాదకరంగా మారాయి. ఎలుకలు, ఇతర విష కీటకాలకు నిలయంగా మారింది. అంగన్‌వాడీలోనే చిన్నారులు, గర్భిణుల కోసం నిల్వ ఉంచే ఆహార పదార్థాలను ఎలుకలు తినడం వల్ల వండిన ఆహారం విషతుల్యం అయ్యే అవకాశం ఉంది. ఇటీవల టైల్స్ నుండి తేలు బయటకు వచ్చినట్టు సిబ్బంది పేర్కొన్నారు. ఈ భవనంలో వెంటనే మరమ్మతులు చేపట్టాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ భవనంలో కుంగిన టైల్స్

ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ ఎస్ఐకి సన్మానం

ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ఎస్ఐ దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ గౌష్ ఆలం

ఎదులాపురం, జనవరి 31: ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. ఆదిలాబాద్ ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ ఎస్ఐ బీ రమేశ్‌ను కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా, పూలమాలతో సత్కరించి బహుమతి ప్రదానం చేశారు. 40 సంవత్సరాల పాటు రిజర్వ్ పోలీసులో సేవలందించారని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం పాటు అతి సంక్లిష్టమైన రిజర్వు పోలీసు విధులను నిర్వర్తించినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ అనుముల ఆశన్న, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సభ్యుడు గిన్నెల సత్యనారాయణ, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.5లక్షలు దొంగలించిన వ్యక్తి ఫొటోతో ఆచూకీ కోసం గాలింపు

నగదు ఎత్తుకెళ్తుండగా సీసీ టీవీలో నిందితుడు

నిర్మల్ అర్బన్, జనవరి 31: నిర్మల్‌లోని వివేకానంద చౌక్‌లో గల మయూరి హోటల్ సెల్లార్‌లో లక్ష్మణచాంద మండలం వడ్యాల్ గ్రామానికి చెందిన నరేశ్ యూనియన్ బ్యాంక్ నుంచి రూ.5 లక్షలు నగదు డ్రా చేసి బైక్ సైడ్‌బాక్స్‌లో పెట్టాడు. ఫోన్ మాట్లాడుతుండగా గుర్తు తెలియని వ్యక్తి బైక్ సైడ్‌బాక్స్‌లో నుంచి రూ.5 లక్షల నగదు ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించగా సీసీ టీవీ ఫుటేజీల ఆధారంగా దొంగతనం చేసిన వ్యక్తి ఫొటోను గుర్తించారు. నిర్మల్ పోలీసులు సోషల్ మీడియాలో ఆచూకీ కోసం వైరల్ చేస్తున్నారు. ఎవరైన సదరు వ్యక్తిని గుర్తిస్తే తమకు సమాచారం అందించాలని, వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని కోరుతున్నారు.

మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

లోకేశ్వరం, జనవరి 31 : నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఉన్నత పాఠశాలలో జరిగిన భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో జడ్పీఎస్ఎస్ మన్మద్ పాఠశాలకు చెందిన సంజన ప్రథమ స్థానం, అభినయ తృతీయ స్థానం, జడ్పీఎస్ఎస్ రాజురా పాఠశాలకు చెందిన సాయితేజ ద్వితీయ స్థానంలో నిలిచారని టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు దేవేందర్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, కాశీరాం, శ్రీనివాస రావు, అర్చన, రాధిక పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం చోరీ

ఎదులాపురం, జనవరి 31: ఆదిలాబాద్ ద్వారక నగర్‌లోని ఇండియన్ బ్యాంకు ఎదుట పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం చోరీకు గురైనట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. భీంపూర్ మండలం అర్లి(టీ) గ్రామానికి చెందిన రైతు పిట్ల గంగయ్య బ్యాంకు పనిపై ఆదిలాబాద్‌కు వచ్చాడు. బ్యాంకు ఎదుట ద్విచక్ర వాహనం పార్కింగ్ చేసి బ్యాంకు లోనికి వెళ్లాడు. తిరిగి వచ్చి చూసే సరికి ద్విచక్ర వాహనం కనిపించలేదు. దీంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రెండు కిరాణా దుకాణాల్లో..

ఎదులాపురం, జనవరి 31 : ఆదిలాబాద్ కేఆర్‌కే కాలనీలోని రెండు కిరాణా దుకాణాల్లో చోరీ జరిగినట్లు మావల ఎస్ఐ వీ విష్ణువర్ధన్ తెలిపారు. కాలనీకి చెందిన భాసం మాధవ్ రూ.5వేలు, పల్లికొండ శంకర్ రూ.1106 కిరాణా దుకాణాల్లో నుంచి దొంగతనం జరిగింది. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆటో, ఆర్టీసీ బస్సు ఢీ: ఒకరి మృతి

లక్ష్మారెడ్డి(ఫైల్)

బోథ్, జనవరి 31: ఆదిలాబాద్ జిల్లా బోథ్- నిర్మల్ రహదారిపై కుచులాపూర్ వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఇందుకు సంబంధించిన వివరాలు.. నిర్మల్ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన ఏనుగు లక్ష్మారెడ్డి(55) బోథ్ మండలం ధన్నూర్(బీ) గ్రామంలో నివసిస్తున్న తన కూతురు మార లావణ్యరెడ్డి ఇంటికి 5 క్వింటాళ్ల బియ్యాన్ని ఆటోలో తీసుకొని వస్తున్నాడు. బోథ్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఆటో డ్రైవర్ గంజేవార్ వసంతకృష్ణ వేగంగా ఢీ కొట్టాడు. ఆటోలో ఉన్న లక్ష్మారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో డ్రైవర్ వసంతకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని బోథ్‌లోని దవాఖానకు తీసుకెళ్లి ప్రథమ చికిత్స అనంతరం నిర్మల్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. మృతుని అల్లుడు మార జైపాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

దివ్యాంగులకు పింఛన్ పెంచాలి

ఇచ్చోడ(సిరికొండ), జనవరి 31: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇవ్వాలని దివ్యాంగుల సంఘం మండలాధ్యక్షుడు ఆనంద్‌రావ్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని సోంపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగులకు రూ.6 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దివ్యాంగులంరూ ఆయా మండలాల్లోని తహసీల్ కార్యాలయాల ఎదుట ధర్నాకు దిగుతారని హెచ్చరించారు.

కడ్తాల్ పాఠశాలలో మాతృపితృ వందనం

సోన్, జనవరి 31: నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు మాతృపితృ వందన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులలో నైతిక విలువలు, తల్లిదండ్రులను గౌరవం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే తల్లిదండ్రులకు పాదాలకు పాదపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో తొడిశెట్టి పరమేశ్వర్ హాజరై అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌బాబు, ఉపాధ్యాయులు విజయవాణి, మంగమ్మ, రాధ, శైలజ పాల్గొన్నారు.

3న క్షయ నిర్మూలనపై ఆర్ఎంపీలకు అవగాహన

పోస్టర్ విడుదల చేస్తున్న డీటీసీవో డాక్టర్ సుమలత

ఎదులాపురం, జనవరి 31 : ఆదిలాబాద్‌లోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ మాల సంఘ భవనంలో ఫిబ్రవరి 3వ తేదీన క్షయ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుమలత తెలిపారు. శుక్రవారం ఆర్ఎంపీ అసోసియేషన్ వారు డాక్టర్ సుమలతను కలిసి క్షయ నిర్మూలన పోస్టర్ విడుదల చేశారు. ఈ సదస్సులో ఆర్ఎంపీలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంపీ అసోసియేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షుడు రామోజీ వీరాచారి, ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కావటి రమేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడు భోజారెడ్డి సుభాష్ గౌడ్, ప్రచార కార్యదర్శి గజాసన్ హన్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశ్

ఎదులాపురం, జనవరి 31 : కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని మాధవరావు విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వామపక్ష పార్టీలతో పాటు ఆయా సంఘాల నాయకులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలపై చర్చించారు. సీసీఐ పునరుద్ధరించాలని, టెక్స్‌టైల్, ఆదిలాబాద్ టూ ఆర్మూర్ వరకు రైల్వేలైన్, విమానశ్రయం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీలు, సంఘాల నాయకులు నారాయణ, ఆశన్న, దేవేందర్, స్వామి, సురేందర్, బండి దత్తాత్రి, నారాయణ, రాఘవులు, దేవీదాస్, లోకారి పోశెట్టి, మంజుల పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోళ్లు నిలిపివేత

భైంసా, జనవరి 31 : ఫిబ్రవరి 3 నుంచి 7వ తేదీ వరకు పత్తి కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి పురియ తెలిపారు. జిన్నింగ్ మిల్లులనందు పత్తి నిల్వలు పేరుకపోవడం వల్ల తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని కావున రైతులు గమనించాలని కోరారు.

వసంత పంచమికి ఏర్పాట్లు చేయకపోవడం విడ్డూరం

భైంసా, జనవరి 31 : వసంత పంచమి వేళ నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారి సన్నిధిలో ప్రభుత్వం నిర్ల